# మనల్ని ఎవడ్రా ఆపేది?

- విజయవాడ కమిషనరేట్ పరిధిలో సీఐ అసిస్టెంట్ల తీరిది
- మేం చెప్పిందే సీఐలు చేస్తారు.. చెయ్యాలి
- ఏం చెయ్యాలో చెయ్యకూడదో మేమే చెప్తాం...
- మీరు వస్తారు.. వెళ్తారు.. మేము లోకల్ అంటున్న కొందరు సీఐ అసిస్టెంట్లు
- సీఐలు మారుతున్న సీఐ అసిస్టెంట్‌లు మాత్రం మారరెందుకో...
- సీపీ గారూ..... కాస్తా చూడండి సారూ.. అంటున్న నగర ప్రజలు

తరువాతి సంచికలలో... నగర పరిధిలోని కొందరు సీఐ అసిస్టెంట్‌ల తీరుపై పూర్తి వివరాలు... - విజయవాడ క్రైం, మేజర్ న్యూస్





18వ వసంతంలోకి...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ - కృష్ణా

శుక్రవారం 22 నవంబర్ 2024 పేజీలు 8


# వేగంగా రోడ్ల నిర్మాణం

**గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డులన్నీ అస్తవ్యస్తం**

**రోడ్లు నిర్మించేందుకు కూటమి ప్రభుత్వం కృషి**

**మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి**



**కృత్తివెన్ను నవంబర్ 21 మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లను నిర్మించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం మండలంలో పర్యటించి సుమారు రూ. 4 కోట్లు తో పెద్ద చందాల నుంచి పడతడిక మీదుగా దండుదారి వెళ్లే రహదారి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రహదారుల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డులన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయని మిగతా 2లో..



**ఇరిగేషన్ శాఖకు సంబంధించి ఉన్న**

# సమస్యలను పరిష్కరించండి

**అసెంబ్లీలో సంబంధిత మంత్రిని కోరిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్** 2

**చదువుకునే పిల్లలపై**

# అక్రమ కేసులు

**అధికార పార్టీ అజెండాను అమలు చేస్తున్న పోలీసులు**

**వైసీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్** 2



# ఆరుతడి పంటలను వేసుకోండి



**రబీ పంటకు ఆరుతడి పంటలు ప్రత్యామ్నాయం**

**జూన్ నెల మొదటి వారంలోనే నీటి సరఫరా**

**కృష్ణాజిల్లా కలెక్టర్ డికే.బాలాజీ**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రైతులు క్రిష్ణా డెల్టా పరిధిలో రబీ పంటకు ప్రత్యామ్నాయంగా ఆరు తడి పంటలు మాత్రమే వేసుకోవాలని జిల్లా కలెక్టర్ డి కే బాలాజీ అన్నారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు క్రిష్ణానదిలో ఎప్పుడురాని విధంగా వరద ప్రవాహం ఉన్నందు వలన శ్రీశైలం, నాగార్జున సాగర్, ప్రకాశం బ్యారేజ్ క్రింద ఖరీఫ్ పంటకు సమృద్ధిగా మిగతా 2లో...

# వంతెనలను నిర్మించండి

**అసెంబ్లీలో ఎమ్మెల్యే కుమార్ రాజా వినతి**




వివరాలు 2లో...



# నిబంధనలు పాటించాలి

- మంచి నడవడికతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు
- యువతరం ఆదర్శంగా ఆలోచించాలి
- డీసీపీ కృష్ణమూర్తి నాయుడు

వివరాలు 2లో



(మొదటిపేజీ తరువాయి)

## వేగంగా రోడ్లు నిర్మాణం

వాటిని మర మ్మత్తులతోపాటు నూతన రహదారులను కూడా నిర్మించడం జరుగుతుందన్నారు. ఎన్నో ఏళ్లుగా ఈ రోడ్డు కోసం పడతడిక దండుదారి ప్రజలు ఎదురుచూస్తున్నారని వారి కల నెరవేరే రోజు త్వరలో రాబోతుంద న్నారు. అనంతరం చిన్న గొల్లపాలెంలోని రూ.40 లక్షలతో నిర్మిస్తున్న కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేశారు అన్ని వర్గాల ప్రజలను ఆదుకుని వారికి కావలసిన అవసరాలను తీర్చేందుకు ఎప్పుడు ముందుంటామని ఎం పీ, ఎమ్మెల్యేలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మైల రత్నకు మారి, గరిసిపూడి చిన్న గొల్లపాలెం సర్పంచులు నాగిడి నాగర్జున, సునీల్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఒడుగు తులసి రావు, ప్రధాన కార్య దర్శి పిన్నింటి రత్తయ్య, జనసేన, బిజెపి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరుతడి పంటలను వేసుకోండి

దాదాపు 290 టీఎంసీల (11-11-2024 నాటికి) నీటిని సరఫరా చేయ డం జరిగింది. గత నెలనుండి కృష్ణా నదిలో నీటి లభ్యత బాగా తగ్గి పోవుట వలన ప్రస్తుతం పై రిజర్వాయర్ల క్రింద ఉన్న ఖరీఫ్ పంటలకు కావలసిన 167 టి.ఎం.సి ల ను ప్రస్తుతం జలాశయాలలో నిలువ వున్న నీటి నుండి సరఫరా చేయవలసి ఉన్నది. ఆదేవిధముగా 2025 జూన్ నెలాఖరు వరకు త్రాగునీటికి కావలసిన 22 టీఎంసీ లతో కలిపి మొత్తం కావలసిన నీటిపరి మాణం 189 టిఎంసిలు (167 o22). శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశ యల నుండి మన రాష్ట్రం ఇప్పటివరకు వాడుకోగా మిగిలిన వాట 114 టీఎంసీ లు మాత్రమే. పులిచింతలలో ఇప్పుడు ఉన్న నీటి నిల్వ పరిమాణం 39 టీఎంసీ లను త్రాగునీటికి, రాబోవు ఖరీఫ్ పంటకు ముందస్తుగా జూన్ మాసంలోనే సరఫరాచేయుటకు నిలువచేయ వలసి ఉన్నది.మొత్తంగా 189 టీఎంసీల నీరు లభ్యత ఉండవలసి ఉండగా ప్రస్తుతము 114 టీఎంసీల నీటి లభ్యత ఉన్నందున రాబోవు రోజుల్లో నదీ ప్రవాహము నుండి వచ్చు నీటితోను, సమర్థ నీటి వినియోగము అమలు ద్వారా లోటును భర్తీ చేసుకో వలసి ఉన్నది. ఇప్పటివరకు ఉన్న నీటి లభ్యతను, తాగునీటి అవసరాలతో పాటు ఖరీఫ్ పంటను పూర్తి చేయుటకు కావలసిన నీటిని పరిగణలోకి తీసుకోని కృష్ణ డెల్టా క్రింద ఈ రబీ పంటకు అవసరం అయిన నీటిని సరఫరాచేయుటకు అవకాశం లేనందున రైతులు ఆరుతడి పంటలను మాత్రమే వేసుకోవలసిందిగా కోరడం అయినది. పులిచింతల జలాశయము లో నిలువ ఉన్న నీటితో కృష్ణ డెల్టా క్రింద 2025 ఖరీఫ్ పంటకు, తాగునీటి అవసరాలను తీర్చడం కోసం జూన్ నెల మొదటి వారం లోనే నీటి సరఫరా చేయబడునని కలక్టర్ తెలిపారు.

## శిథిలావస్థకు చేరిన వంతెనలను నిర్మించండి

**అసెంబ్లీలో ఎమ్మెల్యే కుమార్ రాజా వినతి**




**పామర్రు నవంబర్ 21 మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాలలో వంతెనలు శిథిలావస్థకు చేరడంతో రైతులు తాము పండించిన ఉత్పత్తులను రవాణా చేసేందుకు భయపడే పరిస్థితులు నెలకొని ఉన్నాయని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం శాసనసభలో ఆయన మాట్లాడుతూ ఇటీవల సంభవించిన వరదల కారణంగా ఒక చిన్న వంతెన కొట్టుకుపోవడంతో రైతులు ధాన్యం, చెరకు వంటి పంటలను రవాణా చేసేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. అలాగే పామర్రు- గుడివాడ నియోజకవర్గాల పరిధిలో జాతీయ రహదారిని అనుసంధానించే మార్గంలో ఉన్న వంతెన యలమర్రు సమీపంలో పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో ఈ రహదారిపై ప్రయాణించే ప్రజలు, రైతులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. అంతేకాక కొన్ని వంతెనలు సైడ్ రైలింగ్స్ శిథిలమై ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఒక్కొక్క వంతెనకు దాదాపు కోటి రూపాయలు వంతున ఖర్చయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే పామర్రు నియోజకవర్గ పరిధిలో నిర్మించిన బెయిలీ బ్రిడ్జిలు కూడా రేకులు లేచిపోయి ప్రమాదభరితంగా ఉన్నాయన్నారు. ఆర్ అండ్ బి, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో ఈ వంతెనలకు మరమ్మతులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జలసా జగన్ జలసాలకు విసిగిపోయిన ప్రజలు గంపెడు ఆశలతో కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని, వారి అవసరాలు తీర్చాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. గత ఐదు నెలలుగా ప్రజలు ఇచ్చిన బాధ్యతను గౌరవిస్తూ 30 వేల పనులు చేపట్టామని, రాష్ట్రంలో సంక్రాంతి శోభ నెలకొనే విధంగా గుంతలు లేని రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. అదేవిధంగా ఇటువంటి చిన్న చిన్న సమస్యలను కూడా పరిష్కరించుకోవడం ద్వారా రైతులకు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే నియోజకవర్గ కేంద్రమైన పామర్రు లో ఎన్నో సంవత్సరాలుగా డంపింగ్ యార్డ్ సమస్య ఉందని దానికి స్థలాన్ని కేటాయించాలని ఈ సందర్భంగా ఆయన అసెంబ్లీలో విన్నవించారు.

# చదువుకునే పిల్లలపై అక్రమ కేసులు



### అధికార పార్టీ అజెండాను అమలు చేస్తున్న పోలీసులు

### వైసీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్

**నందిగామ, నవంబర్ 21, మేజర్ న్యూస్:** పట్టణంలోని సబ్ జైల్లో పెండ్యాల గ్రామ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్, నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, జగ్గయ్యపేట నియోజకవర్గ ఇంచార్జి తన్నీరు నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ చిన్నా పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో దేవినేని అవినాష్ మాట్లాడుతూ పెండ్యాల గ్రామం లో జరిగిన చిన్న ఘర్షణలను అడ్డుకున్నందుకు టీడీపీ నాయకులు దాడిచేసి ఘర్షణలలో లేని చదువుకునే పిల్లల పై కూడ అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారాని అన్నారు. పోలీస్‌లు సైతం అధికార పార్టీ అజెండాను మాత్రమే అమలుచేస్తున్నారని పేర్కొన్నారు.వాస్తవంగా బాధితులకు అండగా ఉండాల్సిన పోలీసులు అలాకాకుండా దాడికి పాల్పడిన అధికారపార్టీ నాయకులు చెప్పిన విధంగానే నడుచుకుంటున్నారని అన్నారు. డాక్టర్ జగన్మోహన్ రావు మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గంలో గతం లో ఎన్నడూ ఇలాంటి సంస్కృతి చూడలేదన్నారు.స్థానిక టీడీపీ నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సహనాన్ని పరీక్షిస్తున్నారని అన్నారు. పోలీసు వ్యవస్థను కేవలం ప్రత్యర్థుల పై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేయడానికి ఉపయోగిస్తున్నారని అన్నారు.సోషల్ మీడియా లో ఎన్నికల హామీలు గురించి ప్రశ్నిస్తున్న వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పై కేసులు పెట్టి పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పుతున్నారని, కేసులు పెట్టి ప్రశ్నించే గొంతులను నొక్కేసినంత మాత్రాన మీ లోపాలను కప్పిపుచ్చుకోలేరని అన్నారు.మా కార్యకర్తలందరూ సమయమనం పాటిస్తున్నారని, ప్రజలు మీకు ఇచ్చిన అధికారాన్ని సద్వినియోగం చేసుకోవాలి కానీ, కక్ష సాధింపు చర్యలు చేస్తే, మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మా కార్యకర్తలను కట్టడి చేయలేమని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ శాఖకు సంబంధించి ఉన్న సమస్యలను పరిష్కరించండి

**గన్నవరం, నవంబర్ 21, మేజర్ న్యూస్ :** గన్నవరం నియోజకవర్గంలో ఇరిగేషన్ శాఖకు సంబందించి ప్రధానంగా ఉన్న మూడు సమస్యలకు పరిష్కారం చూపాలని గన్నవరం నియోజక వర్గం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన అసెంబ్లీ లో మాట్లాడుతూ 1276 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బ్రహ్మలింగయ్య చెరువు ను రిజర్వాయిర్ గా చేసేందుకు 2014-19 మధ్య అప్పటి టిడిపి ప్రభుత్వం నిధులు కేటాయించినా. గత వైసిపి పాలనలో సోమ్ము ను డ్రా చేయటం తో పాటు అక్రమంగా మట్టి ని దోచేశారని విమర్శించారు. ఈ బ్రహ్మలింగయ్య చెరువును రిజర్వాయర్ గా మార్చి పర్యటక ప్రాంతంగా అభివృద్ది చేయాలని కోరారు. అలాగే పోలవరం - ఏలూరు కాలువల అనుసంధానం కోసం రూ.15.60 కోట్లు కేటాయించినా గత ప్రభుత్వం అలసత్వం వల్ల నిర్మాణం ఆలస్యం కాగా నిర్మాణ వ్యయం పెరిగిందని అన్నారు. తిరిగి అంచానా విలువ రూ.32 కోట్ల కు పెరిగిందని అన్నారు. పోలవరం ఏలూరు కాలువ ను అనుసంధానం చేయాలని అలానే రామవరప్పాడు, ఎనికేపాడు, జక్కుల నెక్కలం ప్రాంతాల్లో ఏలూరు కాలువ పై పైవంతెనలను నిర్మాణం చేయాలని కోరారు. గన్నవరం విమానాశ్రయం ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ వెటర్నరి కళాశాలకు ప్రహారి, రెయినింగ్ పాడయిపోయాయని వాటికి నిధులు కేటాయించాలని వెల్లడించారు.



## ఎస్వీఎల్ విద్యాసంస్థలో కార్తీక వన సమారాధన

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కార్తీక మాస ప్రత్యేక జనాలను పురస్కరించుకుని ఎస్ వి ఎల్ క్రాంతి విద్యాసంస్థల ఆవరణలో కార్తీక వన సమారాధన జరుపుకున్నారు. గురువారం సాయిబాబా కు ఇష్టమైన రోజు కావడంతో విద్యాసంస్థల కరస్పాండెంట్ దుట్టా ఉమా మహేశ్వరరావు - వెంకట వసుమతి దంపతులు అమ్ముల సాంబశివరావు గురువు ఆశీస్సులతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. విద్యార్థులచే సాయి పురోహిత్ పీ.పద్మావతి సామూహిక సాయి సత్య వ్రతాలు, విరాట్ సాయి స్తోత్రం, బాబా నిత్య ప్రార్థన పఠనం నిర్వహించారు. ఉదయం సాయిబాబా వారికి కాకడ హారతి, సాయిబాబా సుప్రభాతం, సాయినాథునికి అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం బాబావారికి ఊరేగింపు, హారతి నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థినులు పాల్గొనగా కళాశాల సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# నిబంధనలు పాటించాలి

### మంచి నడివడికతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు

### యువతరం ఆదర్శంగా ఆలోచించాలి

### డీసీపీ కృష్ణమూర్తి నాయుడు




విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ : యువతరం ఆదర్శంగా ఆలోచించాలని, ప్రతి ఒక్కరూ మంచి నడవడికను అలవర్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డీసీపీ కృష్ణమూర్తి నాయుడు అన్నారు. గురువారం కృష్ణ లంక పోలీస్ స్టేషన్ పరిధిలోని సిద్ధార్థ మహిళా కళాశాలలో విద్యార్థులతో డీసీపీ కృష్ణమూర్తి నాయుడు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీసీపీ కృష్ణమూర్తి నాయుడు నిబంధనలకు విరుద్ధంగా ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్, రాష్ డ్రైవింగ్ చేయవద్దని, అలా చేస్తే ప్రాణాలతో చెలగాటమాడినట్టేనన్నారు. తల్లిదండ్రులు పిల్లల మీద ప్రేమతో కాలేజీకి వెళ్లేటప్పుడు ఇబ్బందులు పడకూడదని బైక్ లు కొనిస్తున్నారని, కానీ కొందరు ఇష్టానుసారంగా బైక్ లు నడుపుతూ ప్రమాదాలకు కారణం అవుతున్నారని, బైక్ స్టంట్ లు, రేస్ లు అంటూ ప్రమాదాలను కొనితెచ్చుకుని తల్లిదండ్రులకు కన్నీటిని మిగులుస్తున్నారని అన్నారు. ట్రాఫిక్ పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన తప్పనసరని, మరి ముఖ్యంగా విద్యార్థులలో అవగాహన ఉండాలన్నారు. ఇప్పటి వరకు జరిగిన రోడ్డు ప్రమాదాలను పరిశీలిస్తే ఎక్కువ శాతం మానవ తప్పిదాల వలన, డ్రైవర్ల నిర్లక్ష్యం వలన ప్రమాదాలు సంభవిస్తున్నాయన్న విషయం ప్రజలు గ్రహించి తమకు తాము అవగాహన, ఆలోచనతో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డుపై వెళ్ళే క్రమంలో అప్రమత్తంగా వ్యవహరిస్తే తప్పకుండా ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పడతాయని, ప్రమాదాలు జరిగిన అనంతరం బాధ పడేకంటే, ముందుగానే సురక్షిత డ్రైవింగ్, ట్రాఫిక్



నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చునని, ఎక్కువ మంది అవగాహనా లోపం, అధిక వేగం, నిర్లక్ష్యం, మద్యం సేవించి వాహనాలు నడుపడం, సెల్ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, ఓవర్ టేకింగ్, తదితర తప్పుల వలన ప్రమాదాల బారిన పడటమే కాకుండ ఎదుటి వారిని కూడా ప్రమాదాల బారిన పడే అవకాశం ఉన్నదని, దీని వలన ఎంతో మంది రోడ్డు ప్రమాదాలలో దుర్మరణం పాలవుతున్నారని, చాలా మంది క్షతగాత్రులు అవుతున్నారన్నారు. వారి కుటుంబ సభ్యులు రోడ్డున పడుతున్నారు. మోటారు వాహనచట్టలను లోబడి డ్రైవింగ్ చేయాలని, కళాశాల విద్యార్థులు సాయంత్రం ప్రతిరోజు బస్సులు ఎక్కే క్రమంలో రోడ్డు ప్రక్కనే వేచి ఉండాలని రోడ్డు మధ్యలోకి రావడం వలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో డీసీపీ కృష్ణమూర్తి నాయుడుతో పాటు సీఐ రవికుమార్, ఎస్ఐలు జివిఎన్. కుమార్, ఎస్ఐ లోవా రాజు, సిద్దార్థ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ కల్పన, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గురువారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి ఛాంబర్ లో కలెక్టరేట్ మరమ్మతు పనులపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ చుట్టూ ప్రహరీ పూర్తయినప్పటికీ వాటికి రంగులు ఇతరత్రా చిన్నచిన్న పనులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ప్రహరీ బయట చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు, వర్షపు నీరు కలెక్టరేట్ నుండి బయటకు వెళ్ళుటకు మురుగునీటి వ్యవస్థను ఏర్పాటు చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టరేట్‌కు వచ్చే ప్రజల సౌకర్యం కోసం మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టి చెల్లింపు – వినియోగం పద్ధతిలో నిర్వహించాలన్నారు. కలెక్టరేట్‌లోని ఖజానా స్ట్రాంగ్ రూమ్ పైకప్పు పనులు సత్వరమే పూర్తి చేయాలన్నారు. వర్షం కురిసినప్పుడు పరిపాలన బ్లాక్ పైకప్పు నుండి నీరు కారకుండా ఏర్పాట్లు చేయుటకు అంచనాలు రూపొందించాలన్నారు. ఇప్పటివరకు చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులను జిల్లా ఖనిజాల ట్రస్ట్ నిధులు నుండి చెల్లింపులు చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల విభాగం పై భాగాన, కలెక్టర్ ఛాంబర్ ఎదురుగా ఏర్పాటు చేసిన టైల్స్ నుండి నీరు కారుతోందా లేదా ఒకసారి పరీక్షించి నివేదిక అందజేయాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కే.చంద్రశేఖర రావు, ముడా ఎస్ డి సి పద్మావతి, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఈఈలు లోకేష్, సుధాకర్ గౌడ్, ఏపీ ఈ డబ్ల్యూ ఐ డి సి ఈ ఈ కృష్ణారాయన్, కలెక్టరేట్ ఏవో సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఏ విభాగం డిటి అబ్దుల్ జబ్బార్ తదితర అధికారులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలకు మెరుగైన విద్య కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వితరణ

**వత్సవాయి,నవంబర్ 21, మేజర్ న్యూస్ :** మెరుగైన విద్య కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిఎస్ఆర్ స్కీం ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు తమవంతుగా సహాయ సహకార అందిస్తున్నట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ నవీన్ బాబు తెలిపారు. మండలంలో పాత వేమవరం గ్రామములోని గురువారం ప్రభుత్వ పాఠశాలకు స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా మక్కపేట బ్రాంచ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సి ఎస్ ఆర్ ఆక్టివిటీస్ ద్వారా పాఠశాలకు కంప్యూటర్స్, ప్రింటర్స్ చైర్స్, పాఠశాలకు సంబంధించిన ఫర్నిచర్స్ నీ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విజయవాడ రీజినల్ మేనేజర్ బి.నవీన్ బాబు చేతులు మీదుగా ప్రధానోపాధ్యాయురాలు మాధవి అందజేశారు. ఈ కార్యక్రమం చీఫ్ మేనేజర్ జగదీష్, మక్కపేట బ్రాంచ్ మేనేజర్ బి.భూస్వామి,పాఠశాల, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 15న ఐక్య క్రైస్తవ సెమీ క్రిస్మస్ వేడుకలు

**నందిగామ, మేజర్ న్యూస్:** ఐక్య సెమీ క్రిస్మస్ వేడుకలు నందిగామ నియోజకవర్గ ఐక్య క్రైస్తవ సెమీ క్రిస్మస్ వేడుకలు డిసెంబర్ 15న ఆదివారం సాయంత్రం 5 గంటల నుండి అయ్యదేవర కాళేశ్వరరావు సభా ప్రాంగణంలో నిర్వహిస్తున్నరు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా పాల్గొనేదరు. ఈ కార్యక్రమములో నాలుగు మండలాల నుండి క్రైస్తవ సంఘలు వారు ఆధ్యాత్మిక సందేశాలు గీతాలాపన కార్యక్రమాలు నిర్వహిస్తారని దైవజనులు, నందిగామ నియోజకవర్గ సువార్తికుల సంక్షేమ సహవాసం అధ్యక్షులు కొండ్రు యేసు ప్రకటనలో తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీఓ



**రెడ్డిగూడెం, నవంబర్ 21, మేజర్ న్యూస్ :** మండలం లోని మద్దులపర్వ గ్రామములో ధాన్యం కొనుగోలు కేంద్రమును రెవెన్యూ డివిజనల్ అధికారి మాధురి పరిశీలించి, రైతులు అందరూ రైతు సేవా కేంద్రంలో ధాన్యం విక్రయించ వలసినదిగా కోరారు. తేమ శాతం 18% కి 1కేజీ..19% కి 2కేజీలు..20%కి 3కేజీలు.. 21%కి 4కేజీలు...22% ఆపైన ఎంతతేమ శాతం ఉన్నా కూడా 5కేజీలు ధాన్యం తగ్గించబడును. ఈ కార్యక్రమమునందు తహసీల్దార్ సుశీల దేవి, వ్యవసాయ అధికారి సురేష్, పీడీస్ డిటి శివ నాగరాజు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గంధం పుల్లయ్య, పాలంకి మురళీమోహన్ రెడ్డి, వీఆర్వో నీలయ్య, వి ఏ ఏ లు,రైతులు, నాయకులు పాల్గొన్నారు.

## అంతర్గత రహదారుల మరమ్మత్తు



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** అంతర్గత రహదారుల మరమ్మత్తులు చేపట్టినట్లు సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి తెలిపారు. గురువారం చల్లపల్లి నారాయణరావు నగర్ కాలనీలో పల్లంగా ఉన్న అంతర్గత రహదారులలో గ్రామ పంచాయతీ నిధులతో నలభై ట్రక్కుల ఇటుక ముక్కలు పోయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కాలనీలో అన్ని అంతర్గత రహదారులు అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు తెలిపారు.

## 25 నుంచి సహకార సంస్థల ఐరాస అంతర్జాతీయ దినోత్సవం 2025

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025ను భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభిస్తారని ఇఫ్కో లిమిటెడ్, భారత సహకార మంత్రిత్వ శాఖ, అంతర్జాతీయ సహకార కూటమి సంయుక్తంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రకటించాయి. అంతర్జాతీయ సహకార ఉద్యమానికి ప్రధాన సంస్థ అయిన అంతర్జాతీయ సహకార కూటమి (ఐసీఏ) 130 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో మొదటిసారిగా ఇఫ్కో చొరవతో ఐసీఏ జనరల్ అసెంబ్లీ, అంతర్జాతీయ సహకార సదస్సు భారతదేశంచే నిర్వహించబడుతోందని, భారత ప్రభుత్వ సహకార మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ ఆశిష్ కుమార్ భుటానీ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారత ప్రభుత్వ సహకార మంత్రి అమిత్ షా 25 నవంబర్ 2024న మధ్యాహ్నం 3 గంటలకు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. అంతర్జాతీయ సహకార సదస్సు ప్రారంభ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ సహకార సంవత్సరం – 2025పై స్మారక స్టాంప్ కూడా విడుదల చేయబడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి భూటాన్ ప్రధాన మంత్రి దాషో షెరింగ్ టోబ్గే జీ, ఫిజీ ఉప ప్రధాన మంత్రి మనోవా కమికామికా కూడా హాజరవుతారని ఇఫ్కో లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ యూఎస్ అవస్తి మీడియాకు తెలియజేశారు. 2024 నవంబరు 25 నుంచి నవంబర్ 30 వరకు న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లోని భారత్ మండపం, ఐటీపీఓలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. 'సహకార సంఘాలు అందరికీ శ్రేయస్సును అందిస్తాయి' అనే అంశంతో ఈ కార్యక్రమం ఉంటుందని చెప్పారు.

## వ్యాయామం తర్వాత బాదం పప్పు తింటే ఉత్తమ ఫలితాలు



**విజయవాడ మేజర్ న్యూస్ :** బాదంపప్పులను క్రమం తప్పకుండా తినడం వల్ల కండరాల పనితీరు మెరుగుపడటం, నొప్పి, కండరాల దెబ్బతినడం తగ్గి.. వ్యాయామం తర్వాత కోలుకోవడానికి సహాయపడుతుందని ఒక కొత్త అధ్యయనం కనుగొంది. ఈ కొత్త అధ్యయనం, వ్యాయామం తర్వాత కోలుకోవటాన్ని బాదం ఎలా ప్రభావితం చేస్తుందో, అన్వేషించే శాస్త్రీయ ఆధారాలను పెంచుతుంది. మునుపటి అధ్యయనాలు అలసట, వ్యాయామ జీవక్రియ యొక్క భావాలపై బాదం యొక్క ప్రభావాన్ని పరిశోధించాయి. ఆల్మండ్ బోర్డ్ ఆఫ్ కాలిఫోర్నియా నిధులు సమకూర్చిన ఈ కొత్త అధ్యయనం, కరెంట్ డెవలప్‌మెంట్స్ ఇన్ న్యూట్రిషన్‌లో ప్రచురించబడింది.

## భారతదేశంలో ఒప్పో ఫైండ్ ఎక్స్8 సిరీస్ విడుదల




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలో ఫైండ్ ఎక్స్8 సిరీస్‌ను విడుదల చేశామని ఒప్పో ఇండియా ప్రకటించింది. ఆవిష్కరణ వారసత్వానికి నిదర్శనంగా ఒప్పో తన ఫైండ్ ఎక్స్8 సిరీస్ ఫ్లాగ్‌షిప్ మీడియాటెక్ డైమెన్సిటీ 9400 ఎస్‌ఓసీ, రెండు టెలిఫోటో స్నాపర్‌లతో కూడిన పాత్ బ్రేకింగ్ క్వాడ్ కెమెరా సిస్టమ్, అధిక సాంద్రత కలిగిన వేగవంతమైన ఛార్జింగ్ సిలికాన్ కార్బైడ్ బ్యాటరీ, కలర్ ఓఎస్ 15 ఫోటోగ్రఫీ, ప్రొడక్టివిటీ కోసం ఏఐ ఫీచర్‌ల హోస్ట్.. ఇవన్నీ ఒక ఐపీ68, ఐపీ 69 రేటెడ్ మన్నికైన ఇంకా తేలికైన నిర్మాణంలో కలిగి ఉన్నాయి. ఫైండ్ ఎక్స్8 సిరీస్ డిసెంబర్ 3 నుంచి ఒప్పో ఈ-స్టోర్, ఫ్లిప్‌కార్ట్, మెయిన్ లైన్ రిటైల్ అవుట్‌లెట్‌లలో అందుబాటులో ఉంటాయి.

## గ్రామాల్లో అంతర్గత రోడ్ల అభివృద్ధికి విశేష కృషి



**కోడూరు, మేజర్ న్యూస్:** గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి గ్రామాలను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కోడూరు మండల టీడీపీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు అన్నారు. గురువారం కోడూరు శివారు దింటిమేరక గ్రామంలో 9.90 లక్షల ఎన్.ఆర్.జి.ఎస్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, తిరుమల శెట్టి సునీత, గుమ్మడి సాంబశివరావు, లంకె రవి, పోనమాల వెంకటేశ్వరరావు, వెన్నా గజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 3న స్నాప్ డ్రాగన్ 8 ఎలైట్‌తో ఐక్యూ ఫ్లాగ్ షిప్ ఐక్యూ 13 ఆవిష్కరణ

**విజయవాడ, నవంబర్ 21, మేజర్ న్యూస్ :** హై పెర్ఫార్మెన్స్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ ఐక్యూ డిసెంబర్ 3న ఐక్యూ 13ను లాంచ్ చేయనుంది. స్మార్ట్ ఫోన్ ఆవిష్కరణలో కొత్త ప్రమాణాలను నెలకొల్పిన ఐక్యూ 13 అధునాతన కెమెరా సామర్థ్యాలు, అద్భుతమైన డిజైన్ పొడిగించిన బ్యాటరీ లైఫ్ ఇమ్మర్సివ్ డిస్ప్లే టెక్నాలజీలతో మెరుపు-వేగవంతమైన పనితీరును మిళితం చేస్తుంది. ఇది వారి స్మార్ట్ఫోన్ల నుండి ఉత్తమ పనితీరు, డిజైన్, కార్యాచరణను ఆశించే వినియోగదారులకు సాటిలేని అనుభవాన్ని అందిస్తుంది. కొత్త స్నాప్ డ్రాగన్ 8 ఎలైట్ అత్యంత వేగవంతమైన ప్రాసెసర్ తో ఐక్యూ 13 పనిచేస్తుంది. ఇది 3 మిలియన్లకు పైగా ఆకట్టుకునే ఏఎన్టీయూ స్కోర్ ను సాధించింది. ఈ పవర్ హౌస్ కు సూపర్ కంప్యూటింగ్ చిప్ క్యూ2, 2కె (పిసి-గ్రేడ్) గేమ్ సూపర్ రిజల్యూషన్, 144 ఎఫ్ పిఎస్ గేమ్ ఫ్రేమ్ ఇంటర్ పోలేషన్ తో పాటు అసమానమైన గేమింగ్ అనుభవం లభిస్తుంది. ఇందులో 7000ఎమ్ఎమ్ 2 విసి కూలింగ్ సిస్టమ్ కూడా ఉంది, ఇది ఉష్ణోగ్రతలను అదుపులో ఉంచుతుంది. ఐక్యూ 13లో ప్రపంచంలోనే మొట్టమొదటి క్యూ10 2కె 144 హెర్ట్జ్ అల్ట్రా ఐకేర్ డిస్ప్లే, 144 హెర్ట్జ్ ఎల్టిపిఓ అమోఎల్ఈడి డిస్ప్లేను అందించారు. ఐపి 68, ఐపి 69 రేటింగ్ లతో, ఐక్యూ 13 స్ప్లాష్ లు, నీరు, ధూళిని తట్టుకునేలా నిర్మించబడింది, అదనపు మన్నికను నిర్ధారిస్తుంది. ఐక్యూ 13 4ప్లస్5 సంవత్సరాల సెక్యూరిటీ అప్డేట్ యొక్క సుదీర్ఘ మద్దతుతో వస్తుంది. 50 మెగాపిక్సెల్ ఐఎంఎక్స్ 921ప్లస్50 మెగాపిక్సెల్ సోనీ 100 ఎంఎం పోర్ట్రెయిట్ ం50 మెగాపిక్సెల్ అల్ట్రావైడ్, 32 మెగాపిక్సెల్ ఫ్రంట్ కెమెరాతో 4కె @60FPS వీడియోలను చిత్రీకరించగల సామర్థ్యం ఉన్న ఐక్యూ 13 సాటిలేని కెమెరా అనుభవాన్ని అందిస్తుంది. ఐక్యూ 13లో మాన్స్టర్ హాలో లైటింగ్ ఎఫెక్ట్, కెమెరా మాడ్యూల్లో పల్సింగ్ సైడ్ లైట్, ఇది కాల్స్, మెసేజ్లు, ఛార్జింగ్ కోసం డైనమిక్ అలర్టులు జోడిస్తుంది. ఇటలీకి చెందిన నార్డో రింగ్ స్ఫూర్తితో నార్డో గ్రే, లెజెండ్ ఎడిషన్, బిఎమ్ డబ్ల్యూ ఐకానిక్ రెడ్, బ్లాక్, బ్లూ ట్రై కలర్ స్ట్రిప్ తో మ్యాట్ వైట్ బ్యాక్ పై ఈ ఆల్ రౌండర్ ఫ్లాగ్ షిప్ రెండు రంగుల్లో లాంచ్ కానుంది. ఐక్యూ 13 స్మార్ట్ ఫోన్ 0.813 సెంటీమీటర్ల డిజైన్, 6000 ఎంఏహెచ్ బ్యాటరీ, ఫాస్ట్ 120వాట్ ఫ్లాష్ ఛార్జ్ టెక్నాలజీని కలిగి ఉంది.

## గంటల వ్యవధిలోనే బాలుడిని తల్లిదండ్రుల చెంత చేర్చిన పోలీసులు



నందిగామ, నవంబర్ 21, మేజర్ న్యూస్: పోలీస్ స్టేషన్‌కి తెల్లవారుజాము ప్రాంతంలో తన కుమారు డు దేవా పాత్ర వయసు 14 సంవత్సరాలు ఇంటిలోంచి బయటకు వెళ్లిపోయి తిరిగి ఇంటికి రాలేదని ఎంతో ఆవేదనతో శుభ్రత పాత్ర అను వెస్ట్ బెంగాల్ రాష్ట్రము ప్రస్తుతము అనాసాగరం గ్రామంలో ఉంటున్న తండ్రి పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయగా తక్షణం సిఐ వైవిఎల్‌వి నాయుడు స్పందించారు. నందిగామ ఏసిపి ఏ బి జి తిలక్ ఆదేశానుసారం ప్రత్యేక బృందం నీ ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ జిల్లా సిపి ఆదేశానుసారం టెక్నాలజీని ఉపయోగించుకుని ముందుకెళ్లాలన్న వరవడిని ప్రదర్శిస్తూ తదు పరి సదరు బాలుడిని కేవలం గంటల వ్యవధిలోనే విజయవాడలో ఉన్న ట్లుగా గుర్తించి వెనువెంటనే సదరు బాలుడిని అదుపులోకి తీసుకొని సదరు బాలుడిని తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ అనంతరం తల్లిదండ్రులకు సిఐ నాయుడు ఎస్సై అభిమన్యు అప్పగించారు.తల్లిదండ్రులు పోలీసులు త్వరిత గతిన స్పందించిన విధానాన్ని వారు అభినందించారు. తల్లిదండ్రులు పిల్లల కదలికలపై వారి యొక్క స్వభావాన్ని బట్టి జాగ్రత్తగా చూసుకోవాలని పోలీసు వారు తెలియజేశారు. మొత్తంగా నందిగామ పోలీసు వారు స్పందించిన విధానాన్ని తీరును చూసిన ప్రజలు అభినందనలు తెలిపారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ముడా చైర్మన్



మచిలీపట్నం మేజర్ న్యూస్ : గురువారం కలెక్టరేట్ లోని ఛాంబర్లో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని మచి లీపట్నం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ ముడా చైర్మన్ మట్టా ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిశారు.

## వ్యాధులపై అవగాహన



ఏ.కొండూరు, మేజర్ న్యూస్ : వ్యాధులు సోకకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని తిరువూరు ప్రభుత్వాసుపత్రి సబ్ యూనిట్ అధి కారి ఎస్కే బాబు వలి పేర్కొన్నారు. మండలంలోని కృష్ణారావు పాలెం, చైత న్య నగర్ గ్రామాల్లో గురువారం ప్రతి ఇంటికి వెళ్లి పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిసరాల పరి శుభ్రత పాటించాలని కూలర్లలో, నీటి తొట్టెల్లో టైర్లలో నీరు ఏడు రోజులకు మించి నిలువ ఉండరాదని వీటివల్ల దోమలు పెరిగి మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా వ్యాధులు సోకుతాయి అన్నారు. నీరు నిలవ లేకుండా పారే విధం గా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక లారీలను పట్టుకున్న పెనుగంచిప్రోలు తహశీల్దార్ లక్ష్మీ ప్రియ



పెనుగంచిప్రోలు, నవంబర్ 21, మేజర్ న్యూస్ : మండలంలో సుబ్బాయి గూడెం గ్రామంలోని పెనుగంచిప్రోలు ఇసుకరీచ్ 1 లో జెసిపితో లోడ్ చేసుకొని అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకొని ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక లారీలను సీజ్ చేసిన మండల తహశీల్దార్ లక్ష్మీ ప్రియ. మూడు లారీలు ఒక జెసిపిని స్థానిక పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేయడం జరిగిందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ అర్జున్,ఆర్ఐ, విఆర్ఓ, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీ సర్వేకు సిద్ధం కావాలి



మచిలీపట్నం మేజర్ న్యూస్: భూముల రీ సర్వే ప్రణాళికాబద్ధంగా నిర్వ హించుటకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశిం చారు. కలెక్టర్ గురువారం కలెక్టరేట్ లో ఆర్డీవోలు, సర్వే అధికారులతో సమావేశం నిర్వహించి రి సర్వే నిర్వహణపై పిపిటి ప్రజెంటేషన్ ద్వారా సమ గ్రంగా వివరించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ప్రభుత్వం త్వరలో భూముల రీ సర్వే ప్రారంభించనున్నదని అన్నారు. ఇందుకోసం జిల్లాలో భూముల సమగ్ర రి సర్వే చేపట్టుటకు సిద్ధంగా ఉండాలన్నారు. రీ సర్వేలో ఎలాంటి తప్పులకు అవకాశం లేకుండా కరెక్టుగా కచ్చితంగా నిర్వహించాలని, తూతూ మంత్రంగా నిర్వహిస్తే ఒప్పుకునే ప్రసక్తే లేదని, ప్రజలను ఇబ్బంది పెట్టదలుచుకోలేదని అన్నారు. పొరపాట్లు చేస్తే వాటిని సరిదిద్దడం చాలా కష్టం అవుతుందని, కావున రీ సర్వే ప్రక్రియ క్షుణ్ణం గా అర్థం చేసుకుని ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలన్నారు. వచ్చేవారం తాసిల్దార్లు, డీటీలు, మండల సర్వేయర్లతో వర్క్ షాప్ నిర్వహించనున్నట్లు తెలిపారు.దున్నే ప్రతి భూమికి సపరేట్ ఎల్పీఎం నెంబర్ ఇవ్వాలని, ప్రతి భూమికి దున్నేవాడి పేరు రెవెన్యూ రికార్డుల్లో రావాలని, ఈ రెండు విషయా లు చాలా ప్రాముఖ్యం అన్నారు. రీ సర్వే ప్రక్రియలో ప్రతి అంశాన్ని కలెక్టర్ క్షుణ్ణంగా పి పి టి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ ప్రక్రియలో తొలుత నిర్వహించే ప్రీ డ్రోన్ ఫ్లయింగ్ యాక్టివిటీస్ ప్రతి గ్రామంలో దాదాపుగా ఇప్పటికే పూర్తయ్యాయని, తదుపరి ప్రక్రియ గ్రౌండ్ ట్రూథింగ్ నిర్వహించడం, అంటే డిజిటల్ మ్యాప్ ప్రకారం భూమిపై నిజనిర్ధారణ చేయడం, దీనికి ఏమేమి కావాలి చెక్ లిస్ట్ ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. వెబ్ ల్యాం డ్‌లో విస్తీర్ణానికి, ఎఫ్ఎంబి లో ఉన్న విస్తీర్ణానికి సరిపో వాలని, గ్రౌండ్ ట్రూత్తింగ్ కరెక్ట్ గా చేస్తే తరువాత ప్రక్రియలో తప్పులు రావని అన్నారు. గ్రామాల్లో రైతులు ఎర్లీ మార్నింగ్ అందుబాటులో ఉంటారని కాబట్టి రీ సర్వే తెల్లవారుజామునే మొదలుపెడితే సులువుగా ఉం టుందన్నారు. గ్రౌండ్ ట్రూ థింగ్ కు ముందుగా గ్రామ సభ నిర్వహించాల్సి ఉంటుందని, గ్రామ సభలో రీ సర్వే లక్ష్యం రైతులకు వివరించాలన్నారు. ఫీల్డ్ లో చేసిన వర్క్ అదే రోజు కంప్యూటర్లలో నమోదు చేస్తే రీ సర్వే సులువుగా ఉంటుందని అన్నారు. ప్రతిరోజు తహసీల్దారు మండ ల సర్వేయర్ డీటీలు సమావేశమై రీ సర్వే ప్రక్రియ పై సమీక్షించుకోవా లన్నారు. కుటుంబ సభ్యుల మధ్య ఆస్తులు పంచుకునేవారు, సబ్ డివిజన్స్ చేసుకోవాలనుకునే వారికి రీసర్వే మంచి అవకాశం గా భావించాలన్నారు. ఫిష్ ట్యాంక్స్ ఉంటే భూమిపైన బౌండరీలు ఉండవని, నాలుగు ఐదు మంది సాగు చేస్తూ ఉంటారని, ఆ గ్రామంలో వీఆర్వోకు అవగాహన ఉంటుంది కావున విఆర్వో లేకుండా గ్రౌండ్ ట్రూథింగ్ సజావుగా జరగదని అన్నారు. ప్రతిరోజు చేసిన సర్వే పనులు పర్యవేక్షణకై ఆర్డిఓ, జిల్లా సర్వే ల్యాండ్ అధికారి కార్యాలయాల్లో పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, బందరు ఉయ్యూరు గుడివాడ ఆర్డీవోలు కే స్వాతి, బిఎస్ హేలా షారోన్, బాలసుబ్రమణ్యం, జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి జోషిలా, ఎన్టీఆర్ జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి త్రివిక్రమ్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే అధికారులు పాల్గొన్నారు.

# ధర్నా విజయవంతం చేయాలి



చల్లపల్లి – మేజర్ న్యూస్ : అఖిలపక్ష టి యు, సంయుక్త కిసాన్ మోర్చా సంఘాల పిలుపుమేరకు నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రైతు కార్మిక సమస్యల పరిష్కారం కోరుతూ మచిలీపట్నం నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని ఏపీ కౌలు రైతు సంఘం ఉపాధ్యక్షులు శీలం నారాయణరావు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యద్దన పూడి మధు, సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా కార్మిక కర్షకులకు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక గుంటూరు బాపన శ్రామిక భవనంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ నిలిపివేయాలని, అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. రైతులు పండించిన ఉత్పత్తులకు ఉత్పత్తి ఖర్చు, కుటుంబ శ్రమ విలువ కు మరో 50% కలిపి కనీస మద్దతు ధర నిర్ణయించాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, రుణ సౌకర్యం అమలు చేయాలి కోరారు. భవన నిర్మాణ, హమాలి, ఆటో రవాణా రంగం తదితర అసంఘటిత కార్మికులకు సమగ్ర సామాజిక సంక్షేమం అమలు చేయాలని, ధరలను నియంత్రించాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు, విద్యుత్ ప్రైవేటీ కరణ ఆపాలని, స్మార్ట్ మీటర్ల బిగింపు నిలుపుదల చేయాలని, ఉపాధి హామీ కార్మికులకు 200 రోజులు పని దినాలు రోజుకు 600 దినసరి కూలి నిర్ణ యించి అమలు చేయాలని, సిపిఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ పునరుద్ధరణ చేయా లని అన్నారు, విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ ఆపాలని, రైతుల వద్ద ధాన్యం కొను గోలు చేసి రైతు సేవ కేంద్రాలలో నిర్ణయించిన ధాన్యం తేమ శాతాన్ని పరిగ ణలోకి తీసుకొని ధర చెల్లించాలన్నారు. మచిలీపట్నం జరిగే ధర్నాకు కార్మిక కామన్యక వ్యవసాయ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# శోభాయమానంగా మహా పడి పూజా







కంచికచర్ల నవంబర్ 21 మేజర్ న్యూస్ : అయ్యప్ప శరణు ఘోషతో శ్రీ శివ సాయి క్షేత్రం మారుమోగింది. గురువారం క్షేత్రంలో మహా పడిపూజ కార్య క్రమం అత్యంత శోభాయమానంగా జరిగింది.కేరళ తాంత్రిక శ్రేష్ఠ బ్రహ్మ శ్రీ కె.పద్మనాభన్ నంబూద్రి పప్పా స్వామి చే కేరళ సంప్రదాయ పద్ధతిలో గురువారం రాత్రి పూజ మహోత్సవం కనుల పండుగలా జరిగింది. విద్యుత్ దీపాలంకరణతో క్షేత్రం దేదీప మానంగా వెలుగునిండి.పూజా మహోత్స వానికి అనేక రకాల పుష్పాలతో,అరటి దొప్పలతో అత్యంత శోభయమానంగా స్వామివారి మండపాలంకరణ చేశారు.గురువారం తెల్లవారుజామున స్వామి వారికి సుప్రభాత సేవ, గణపతి హోమం, మహా కలశ పూజ,పలు రకాల ద్రవ్యాలతోమహాభిషేకం,ఉష పూజ, శాస్త్ర గాయిత్రి హోమం సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు.

అనంతరం స్వామి వారికి మహా నివేదన, సద్ది జరిపారు. పడిపూజ కార్యక్రమంలో ఈదుముడి శ్రీనివాసరావు గురుస్వామిచే అయ్యప్ప స్వామి పాటల గానాలాపన అందర్నీ ఆకట్టుకుంది. అయ్యప్ప పాటలు క్షేత్ర ప్రాంగణంలోని అందరిని ఉత్సాహ పరిచాయి.పడిపూజ కార్యక్రమంలో అయ్యప్పలు, భవానిలు, శివా స్వాములు, గోవింద స్వాములు,ఆంజనేయ స్వాములు, శ్రీ లక్ష్మి తిరుపతమ్మ స్వాములు, కనకదుర్గమ్మ స్వాములు, భక్తులు మహిళలు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న స్వాములు,భక్తులు, మహిళలు,స్థానికులకు పాలు ఫలహారాలు ఏర్పాటు చేశారు.

# జడ్పీ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలుని వెంటనే సస్పెండ్ చేయాలి

## రిటైర్డ్ తెలుగు ఉపాధ్యాయురాలు ఎస్.లిల్లీమ్మ డిమాండ్



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానో పాధ్యాయురాలు అయినటువంటి ఎం శ్రీలతను జిల్లా కలెక్టర్,డి ఇ ఓ లు విధులనుంది వెంటనే సస్పెండ్ చేయాలని రిటైర్డ్ తెలుగు ఉపాధ్యాయరాలు ఎస్.లిల్లిమ్మ సదరు అధికారులకు గురువారం ఫిర్యాదు చేశారు. జి కొండూరులో గురువారం పత్రిక విలేకరులతో ఉపాధ్యాయురాలు లిల్లెమ్మ మాట్లాడుతూ తాను 23 సంవత్సరాలు పాటు ఉమ్మడి కృష్ణా జిల్లాలో తెలుగు ఉపాధ్యాయురాలిగాపలు పాఠశాలలో పనిచేసే ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దానని ఆమె విలేకరు లకు తెలిపారు.గత అక్టోబర్ నెల 31 వ తేదీన తాను పదవి విరమణ చేశానన్నారు. అయితే జి కొండూరు పాఠశాల హెచ్ఎం శ్రీలత తనకు వీడ్కోలు సభ నిర్వహించకుండా అగౌరపరి చి, అవమాన పరిచేలా వ్యవహరించారని ఆమే ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి కారణం తాను ఎస్సీ దళిత కులానికి చెందిన మహిళ ఉపాధ్యాయురాలు కావటమే ఆమెకు ప్రధాన కారణం. తాను ఎన్నో ప్రజా సేవా కార్యక్రమాలు చేసానని దీనిని పాఠశాల హెచ్ఎం జీర్ణించుకోలేని పరిస్థితి నెలకొని ఉందన్నారు.ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి తాను పనిచేసే చోట గౌరవ సూచికంగా సన్మానించి,వీడ్కోలు నిర్వహించటం ఆనవాయితీ. కానీ దీనికి భిన్నంగా స్థానిక హై స్కూల్ హెచ్ఎం తనకున్న కుల అహంకారంతో, కక్షపూరితంగా తనను గౌరవించకుండ, మానసికంగా ఇబ్బందులు పెట్టారన్నారు. పాఠశాల హెచ్ఎం సహోద్యోగులను ప్రతిరోజు మానసికంగా వేధిస్తున్నారని ఉపాధ్యా యురాలు లిల్లిమ్మ ఆరోపించారు. తాను పనిచేసిన చోట పలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించే దానిని బాధితురాలు లిల్లెమ్మ తెలిపారు. తన వీడ్కోల సభకు వ్యక్తిగతంగా అన్ని ఏర్పాట్లు చేసుకున్నానని కానీ హెచ్ఎం అహంకార వ్యవహార శైలి వల్ల తన పరువు,ప్రతిష్ఠ లకు భంగం వాటిల్లిందని ఉపాధ్యాయురాలు ఆవేదన వ్యక్తం చేశారు.గతనెల 31 వ తేదీ నా దీపావళి పండుగ రోజు అని అంతకు ముందు రోజు 30వ తేదీన తనకు తెలియకుం డానే ప్రత్యేకంగా సెలవు దినం ప్రకటించింది అన్నారు.చరిత్రలో ఎక్కడ లేని విధంగా తనను మానసిక క్షోభకు గురి చేసిందని ఉపాధ్యాయురాలు ఆవేదన వ్యక్తం చేశారు.కనుక జిల్లా కలెక్టర్,విద్యాశాఖ అధికారు లు స్పందించి స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు ఎం శ్రీలతను వీధుల నుండి తక్షణమే సస్పెండ్ చేయాలని,భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని బాధితురాలు లిల్లెమ్మ సదరు అధికారుల ను కోరారు. తనకు జరిగిన అవమానంపై జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు బాధితురాలు సందిపాము లిల్లెమ్మ విలేకరుల కు తెలిపారు.



## భగవాన్ శ్రీ సత్యసాయిబాబా జన్మదినోత్సవ వేడుకలు

**నందిగామ, నంబర్ 21, మేజర్ న్యూస్:** భగవాన్ శ్రీ సత్యసాయి బాబాలి వారి 99 వ జన్మ దినోత్సవ వేడుకల్లో భాగం గా మూడవ రోజు 99 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ ఈ కార్యక్రమంలో నందిగామ మున్సిపల్ కమిషనర్ ఇ వి రమణ బాబు అతిథి గా పాల్గొన్నారు. నెహ్రూ నగర్ వెంకటే శ్వర్లు స్వామి దేవాలయం ఛైర్మన్ నకిరికంటి విశ్వేశ్వర రావు ఆత్మీయ అతిథి గా పాల్గొన్నారు.శ్రీ సత్య సాయి సేవా సంస్థలుచేస్తున్న సేవలను కమిషనర్ కొనియాడారు. మానవ సేవేమాధవ సేవ అని ప్రంపచానికి చాటిన ఘనత సత్యసాయి బాబా వారిదని ఆయన అన్నారు.శ్రీ సత్యసాయి సేవా సమితి వారి నిస్వార్థ సేవలను ఆత్మీయ అతిథి విశ్వేశ్వర రావు కొనియాడారు.ఈ కార్యక్రమం లో సమితి కన్వీనర్ వాసుదేవరావు సేవాదళ్ ఇన్చార్జి సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## మత్స్యకార యాజమాన్య పద్ధతి పై అవగాహన




**ఘంటసాల, మేజర్ న్యూస్:** ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి ఙ్ఞిన కేంద్రం, ఘంటశాలలో ప్రపంచ మత్స్య దినోత్సవంను మత్స్యకారులు, రైతులతో నిర్వహించడం జరిగినది. కె.వి.కె., సమన్వయకర్త డా.సుదారాణి మాట్లాడుతూ. మత్స్యకారులకు గుర్తింపును అందించడం కోసం, మత్స్య పరిశ్రమక ఉజ్వల భవిష్యత్తు ఉండాలనే ఆకాంక్షతో ఆరోగ్య కరమైన సముద్ర పర్యావరణ వ్యవస్థల ఈ ప్రపంచ మత్స్య దినోత్సవంను ప్రాముఖ్యతను తెలియ పరచడానికి నవంబర్ 21 న జరుపుకొంటారు. కె.వి.కె., మత్స్య శాస్త్రవేత్త జె.యశ్వంత్ కమార్ మాట్లాడుత ప్రతి సంవత్సరం నవంబర్ 21 న జరుపుకొనే ప్రపంచ మత్సకార దినోత్సవం. ఆరోగ్య కరమైన సముద్ర పర్యావరణ వ్యవస్థల ప్రాముఖ్యత గురించి తెలియ పరచడం, ప్రపంచంలోని మత్స్య సంపదను కాపాడుకునే విధంగా తీసుకోవలసిన చర్యలు గురించి వివరించారు. మత్స్య వనరులు లక్షలాది మందికి ఉపాధిని అందిస్తుంది. అలాగే మత్స్యకారా సోసైటి చెరువులలో చేపట్టవలసిన యాజమాన్య పద్దతులు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా.మంజువాణి, డాఎం రేవతి, డా. కృష్ణవేణి, డా.వెంకటలక్ష్మి, మత్సకారులు పాల్గొన్నారు.

## మినీ గోకులంను సద్వినియోగపర్చుకోండి



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సూరపనేనివారి పాలెంకు చెందిన పాడి రైతు సూరపనేని రమేష్ కు మినీ గోకులం పథకం ద్వారా మం జూరైన పశువుల షెడ్లు నిర్మాణానికి గురువారం కూటమి నాయకులు శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా తాడికొండ చిన్నా మాట్లాడుతూ పశువుల సంరక్షణకు ప్రభుత్వం మినీ గోకులం పథకం ద్వారా రాయితీపై పాడి రైతులకు షెడ్లు నిర్మిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని పశుపోషకులు సద్వినియో గం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ఉప స ర్పంచ్ శీలం శ్రీనివాస్, గ్రామ టీడీపీ అధ్యక్షులు దాసం రామకృష్ణ, గ్రామ జ నసేన అధ్యక్షులు కొండవీటి పవన్ కుమార్, టీడీపీ నాయకులు కటారి తాత య్య, సూరపనేని కిషోర్, పర్వతనేని రామకృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

# దేవాలయంలో పూజ సామాగ్రి అమ్ముకునే హక్కు బహిరంగ వేలం



**నందిగామ, నవంబర్ 21, మేజర్ న్యూస్:** మండలంలోని అంబారుపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సత్యమ్మ అమ్మ వారి దేవస్థానంలో కొబ్బరికా యలు, నిమ్మకాయలు వగైరా పూజా సామాగ్రి చీరలు అమ్ముకొను హక్కు బహిరంగ వేలం పాటలను గతంలో 4సార్లు వాయిదా తరువాత ఈరోజు అనగా 5సారి తేదీ: 21/11/2024 న నందిగామ డివిజనల్ ఇన్స్పెక్టర్ జి. పవన్ కళ్యాణ్ పర్యవేక్షణలో ఈ వేలంపాట నిర్వహించబడినది. ఈ వేలం పాట హెచ్చు పాటదారునిగా ఒక సంవత్సరం కాల పరిమితిగాను అంబారు పేట వాస్తవ్యులు బాలసాని సురేష్ 4,11,116/- పాట పాడి ఉన్నారు. అమ్మవారి సమర్పించే చీరల వేలం పాటను దర్శి సత్యనారాయణ 2,15,116 పాట పాడి ఉన్నారు. ఈ వేలం పాటను ఆలయ కార్యనిర్వాహణ అధికారి గెల్లి,హరి గోపీనాథ్ బాబు, గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించారు.



## న్యాయవాది గౌతమ్ రెడ్డిపై పోలీసు చర్యలకు నిరసన

**తిరువూరు మేజర్ న్యూస్:** విజయవాడ బార్ అసోసియేషన్ సీనియర్ న్యా యవాది పూనూరు గౌతమ్ రెడ్డి పై పోలీసు చర్యలకు నిరసిస్తూ బుదవారం తిరువూరు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గౌసుద్దీన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమం లో న్యాయవాదులు సంక్రాంతి జనార్దన్ రావు, మేకల నాగేంద్ర ప్రసాద్, చింతల వెంకటరెడ్డి, అత్తులూరి శ్రీనివాసరావు, గోగిరెడ్డి కృష్ణారెడ్డి, అంకిరెడ్డి అంజన్ రెడ్డి, మేకల రవి, షేక్ సుభాని,పినపాటి నరసయ్య, భూక్య రామారావు,కారుమంచి సునీల్, హేమంతు, రావూరి నాగరాజు, కనపర్తి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ టెలివిజన్ డే దినోత్సవం





**నందిగామ, నవంబర్ 21, మేజర్ న్యూస్:** ప్రపంచ టెలివిజన్ డే సందర్భం గా నందిగామ టీవి టెక్నీషియన్ ఉమ్మడి కృష్ణాజిల్లా యూనియన్ ప్రెసిడెంట్ ఎమ్.ఏ. పాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నందిగామ స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకి ప్రభుత్వ విప్ పదవి వచ్చిన సందర్భంగా మర్యా దపూర్వకంగా అనంతరం శాలువాతో సత్కరించి బొకే అందజేశారు.ఈ కార్యక్రమం లో నందిగామ నియోజకవర్గ టీవి టెక్నీషియన్ సభ్యులు రాష్ట్ర ఆర్యవైశ్య డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్య క్షులు ఏచూరి రాము పాల్గొన్నారు. అనంతరం టీవి టెక్నీషియన్లు నందిగామ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఆ తర్వాత విజయ వాడ ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా జిల్లా ప్రెసిడెంట్ పాషా ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

## ఉచిత వైద్య శిబిరం



**ఏ.కొండూరు, నవంబర్ 21 మేజర్ న్యూస్ :** మండలంలోని చీమలపాడు గ్రామంలో వేంచేసి ఉన్న ఆధ్యాత్మిక గురువు అలుపెరు గని అన్నదాత సమర్థ సూఫీ మహనీయులు హజరత్ సూఫీ మహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరి బాబా వారి జన్మదిన మహోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఏ ఏ బి ఎస్ టి ఏ దర్బార్ పీఠాధిపతి సజ్జాదా అల్ ఖాదరియా ఆతామహమ్మద్ నిజాముద్దీన్ నిజామి షాతాజ్ ఖాదరి బాబా గురువారం తెలిపారు. ఈనెల 23వ తేదీ నుంచి 25వ తేదీ వరకు జంపనీ గ్రామంలో ఏ ఏ బి ఎస్ టి ఏ దర్బార్లో జరిగే బాబా వారి జన్మ దిన మహో త్సవాలు సందర్భంగా ఉచిత గుండె, కంటికి సంబంధించిన ఉచిత వైద్య శిబిరం ద్వారా అత్యవసర గుండెపోటు నివారణ మందులు, కంటి పరీక్షలు నిర్వహించి కళ్ళజోళ్ళు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ డీకే గుప్తా న్యూఢిల్లీ, డాక్టర్ బి వి నారాయణరెడ్డి కార్డియాలజిస్ట్ గుంటూరు వైద్యుల సూచనల మేరకు ఈ మందులు సుమారు పదివేల కుటుంబాలకు పంపిణీ చేస్తున్నట్లు నిజాం బాబా తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మట్టి మాఫియాపై రెవెన్యూ అధికారులు ఉక్కుపాదం

### మూడు ట్రాక్టర్లు స్వాధీనం



**బంటుమిల్లి మేజర్ న్యూస్:** అక్రమ మట్టి మాఫియా పై రెవిన్యూ అధికారులు ఉక్కు పాదం మోపారు. గురు వారం బంటుమిల్లి మం డలంలోని ములపర్రు పంచాయతీ పరిధిలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను స్వయంగా స్థానిక తహసిల్దార్ భరత రెడ్డి స్వాధీనం చేసుకుని స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి తరలించారు. తహసీల్దార్ భరత రెడ్డిపాటు రెవెన్యూ అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు

## చిన్ననాటి నుండి గాయని కావాలని ఆకాంక్ష



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** భీమవరంనకు గాదిరాజు సుభాషిణి (49) చెందిన రిటైర్డ్ ఇస్రో ఉద్యోగి గాదిరాజు వెంకట రామరాజు, రంగ నాయకమ్మ కుమార్తె, ఆమె ఎం.సి. ఎ. చదివారు, కొంతకాలం సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేశారు. ఆమె ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల పట్ల మంచి ఆశక్తి కలిగివున్నారు. చిన్ననాటి నుండి గాయని కావాలని అభిరుచి కలిగిన సుభాషిణి తిరుపతి పద్మావతీ మహిళా కళాశాలలో డిగ్రీ చదువుతున్న రోజుల్లో నెల్లూరు జిల్లా గూడూరులో పాటల పోటీల్లో పాల్గొన్నారు. ప్రధమ బహుమతి పొందారు. అప్పటి నుండి అన్ని పోటీల్లో ఆమె ప్రధమ బహుమతి పొందుతున్నారు.ఆమె అభిమాన ప్రముఖగాయని చిత్ర. ఆమె పాటలు అంటే చాలా ఇష్టం. ఈమె భర్త రియల్ ఎస్టేట్ బిజినెస్ రంగంలో వున్నారు. వీరికి ఒక కుమారుడు వున్నారు. అవకాశం దొరికితే పాటల పోటీల్లో పాల్గొనాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు హైదరాబాదులో నిర్వహించనున్న కల్చరల్ ప్రోగ్రాంలో ఆమె భక్తి గీతాలను ఆలపించనున్నారు.

## నాదెండ్లతో సమస్యలపై చర్చించిన పామర్రు జనసేన ఇన్చార్జి నరేష్



**పామర్రు నవంబర్ 21 మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలోని పౌరసరఫరాల శాఖ చాంబర్ లో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను గురువారం జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. సుమారు 20 నిమిషాలు పాటు పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ రాజకీయ పరిణామాలు, సమస్యలు అలాగే ఎన్డీఏ ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించినట్లు నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా మనోహర్ ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. ఆయన కలిసేందుకు అవకాశం కల్పించినందుకు మనోహర్ కు ఈ సందర్భంగా నరేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## వీఎంసీ సిబ్బందికి సాంకేతిక పరిజ్ఞానం పెంచేందుకు శిక్షణ




**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు సిబ్బందికి సాంకేతిక పరిజ్ఞానం పెంచేందుకు శిక్షణ కల్పిస్తే మెరుగైన సేవలను ప్రజలకు అందించడంలో సహాయ పడుతుందని ఉద్దేశంతో, నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనంలోని సమావేశపు హాల్లో అన్ని శాఖల్లోని గుమస్తాలు, సూపరిండెంట్లకు, ఈ ఆర్ పి (ఎంటర్ప్రైజ్ రిసోర్స్ ప్లానింగ్) లో కౌన్సిల్ నిర్వహణ లో వాయిస్ లోని టెక్నికల్ ఎక్స్పర్ట్స్‌చే శిక్షణ కార్యక్రమంను గురువారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక పరిజ్ఞానం పెంచేందుకు కౌన్సిల్ ప్రియంబుల్‌ను, ఈ.ఆర్.పి ద్వారా ఎలా నిర్వహించాలి అన్న అంశంపై శిక్షణ కల్పించారు. ఈ కార్యక్రమంలో గుమస్తులు, సూపరిండెంట్లు వారి వారికి వచ్చిన సందేహములను ఎక్స్పర్ట్స్ ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ సెక్రటరీ వసంతలక్ష్మి, మేనేజర్ శర్మ, వివిధ శాఖల సూపరిండెంట్లు, గుమస్తాలు, పాల్గొన్నారు.

## యన్.ఆర్.జి.యస్ నూతన రోడ్డును పరిశీలించిన డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎ.రాము



**జగ్గయ్యపేట, నవంబర్ 21, మేజర్ న్యూస్ :** మండలంలో బలుసుపాడు గ్రామ పంచాయతీ పరిధిలో గురుధాం ఆశ్రమం ఎదురుగా జిల్లా పరిషత్ హైస్కూల్‌కి వెళ్ళే రోడ్డును స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) చొరవతో యన్.ఆర్.జి.యస్ నిధులతో నూతనంగా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాలల్లో రోడ్ల అభివృద్ధి కృషిలో భాగంగా ఇరవై లక్షల రూపాయల యన్.ఆర్.జి.యస్ నిధులతో నూతనంగా విద్యార్థుల రాకపోకల కోసం రోడ్డు ను ఏర్పాటు చేయడం జరుగుతుందని డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్, డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ (ఐ /సి ) ఎ రాము తెలియజేశారు.రోడ్డు పనుల నాణ్యతను ఆయన పరిశీలించారు.ఈ కార్యక్రమంలో చిల్లకల్లు పంచాయతీ ఏఇ కొప్పాక శ్రీనివాసరావు,యన్.ఆర్.జి.యస్ విసి ఇ సంతోష్,ఏపిఓ కెవి రామకృష్ణ, కాంట్రాక్టర్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

### మహిళా పోలీస్ కానిస్టేబుల్స్, సచివాలయ మహిళా పోలీసులకు

# డ్రోన్ ఆపరేటింగ్‌పై శిక్షణ






**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి రాజశేఖర్ బాబు వినూత్నంగా ఆలోచించి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకోవడం ద్వారా ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ ను నియంత్రించడం, నేరాలును ఛేదించడం, శాంతిభద్రతల పరిరక్షణలో, వివిధ వి. ఐ. పి ల బందోబస్తులలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాలను ఉపయోగించడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్. వి. రాజశేఖర్ బాబు ప్రత్యేకంగా మహిళా పోలీస్ కానిస్టేబుల్, సచివాలయ మహిళా పోలీసులకు లకు డ్రోన్ ఆపరేట్ చేసే విధంగా శిక్షణ ఇచ్చారు. ఈ విధానం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ శాఖలోనే మొట్టమొదటిసారిగా మహిళా పోలీస్ కానిస్టేబుల్స్ డ్రోన్ కెమెరాలను ఆపరేట్ చేయడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో కెమెరాలను ఆపరేట్ చేయడంలో శిక్షణ తీసుకున్న మహిళా పోలీసులు లైవ్ డ్రోన్ ట్రాఫిక్ సర్వేలన్స్, డ్రోన్ ద్వారా ట్రాఫిక్ రద్దీ నియంత్రణ, అక్రమ ఇసుక రవాణా పై, గంజాయి ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా/ సేవించడం /విక్రయించడం మొదలగు అంశాలపై డ్రోన్ కెమెరాల ద్వారా సర్వలెన్స్ నిర్వహించి వాటి నియంత్రించడంలో చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ క్రమంలో ఈ రోజు నగర పోలీస్ కమిషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు మాట్లాడుతూ... 75 మంది సచివాలయ మహిళా పోలీసులకు డ్రోన్ ఆపరేటింగ్ పై శిక్షణ ఇవ్వడం జరిగందని, త్వరలో ప్రతి పోలీస్ స్టేషన్ కు ఒక డ్రోన్ కెమెరా మంజూరు అయ్యే విధంగా ప్రతిపాదనలు రూపకల్పనచేయడం జరిగిందని, పోలీస్ కమాండ్ కంట్రోల్ లో డ్రోన్ ఆపరేట్ చేయడంలో శిక్షణ తీసుకున్న మహిళా పోలీసుల, సచివాలయ మహిళా పోలీసుల పని తీరు పరిశీలించి వారికి పలు సూచనలు సలహాలు అందించారు. అదేవిధంగా శిక్షణ తీసుకున్న మహిళా సిబ్బంది నీ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిసిపి గౌతమి షాలి, ఇన్స్పెక్టర్ హనీష్, సిబ్బంది పాల్గొన్నారు.



## నోబుల్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గత 20 సంవత్సరాలుగా ఎన్నడు లేని విధంగా 2004, 10వ తరగతి విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రధాన ఉపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్లు పాల్గొన్నారు. నోబుల్ కాలేజీ ఆడిటోరియంలో ఘనంగా ఆత్మీయ కలయిక నిర్వహించారు. పూర్వ విద్యార్థులు అందరూ కలిసి ఉపాధ్యాయులను, సత్కరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉపాధ్యాయులతో కలిసి స్కూల్ రోజుల్లో జ్ఞాపకాలు స్మరించుకొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులలో చనిపోయిన వారి గురించి శ్రద్ధాంజలి ఘటించి వాళ్లకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థులు తోకల కిరణ్, సర్వేశ్వరరావు, వాసు, శివనాగరాజు, చేబ్రోలుజాషువా, 50 మందికిపైగా పూర్వ విద్యార్థులుకలసి విజయవంతంగా నిర్వహించారు.

## క్రైస్తవ సామాజిక వాదిగా భక్త పాల్కు పురస్కారం




**ఘంటసాల, మేజర్ న్యూస్:** కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని ఘంటసాల గ్రామానికి చెందిన కొడాలి భక్తపాల్ కు నేషనల్ ఇండిపెండెంట్ బిషప్ కౌన్సిల్ ఆధ్వర్యంలో డిల్లిలో గురువారం జరిగిన నేషనల్ అవార్డ్ కార్యక్రమంలో క్రైస్తవ సేవ సామాజిక వాదిగా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భక్తపాల్ క్రైస్తవ సమాజంతో పాటు సామాజికంగా చేసిన పలు సేవా కార్యక్రమాలను కొనియాడారు.అతి చిన్న గ్రామం నుండి డిల్లి స్థాయికి పేరు ప్రఖ్యాతలు గాంచిన భక్తపాల్ సేవలు అమోగమని అన్నారు. ఈ కాన్ఫరెన్స్ లో ఆ సంస్థ చైర్మన్ మార్టిన్ కాట్రగడ్డ, ఆంధ్ర ప్రదేశ్ ప్రెసిడెంట్ డేవిడ్ మనోహర్, దహించు అగ్ని మినిస్ట్రీస్ పాస్టర్ ధామస్, బారతీయ జనతాపార్టీ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ చుబ్బా ఎఓ, సుప్రీం కోర్ట్ ప్రముఖ న్యాయవాది వరప్రసాద్, క్రైస్తవ నాయకులు పసుమర్తి జాకబ్ కుమార్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## బ్యాంకు రుణాలు సకాలంలో అందించి సహకరించాలి




**మచిలీపట్నం మేజర్ న్యూస్:** పీఎం సూర్య ఘర్ పథకం ప్రజలు విరివిగా సద్వినియోగం చేసుకునేలా వారికి బ్యాంకు రుణాలు సకాలంలో అందించి సహకరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ బ్యాంకు అధికారులకు సూచించారు. కలెక్టర్ గురువారం కలెక్టరేట్లో ఏపీ సిపిడిసిఎల్, ఎల్ డి ఎం, సంబంధిత అధికారులతో సమావేశమై, జిల్లాలో విద్యుత్ డి ఇ, ఏఈలు, ఎనర్జీ అసిస్టెంట్లు, వివిధ బ్యాంకుల కంట్రోలింగ్ అధికారులు, బ్యాంకు మేనేజర్లు, వెండర్ లతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి సూర్య ఘర్ పథకం లక్ష్యం ప్రయోజనాలు కలెక్టర్ వివరించారు. పథకం అమలులో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్తు శాఖ అధికారులు బ్యాంకు మేనేజర్లకు జూమ్ కాన్ఫరెన్స్లో పిపిటి ప్రజెంటేషన్ ద్వారా సూర్య ఘర్ పథకం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్లో బ్యాంక్ మేనేజర్లతో మాట్లాడుతూ పర్యావరణహితమైన సంప్రదాయేతర ఇంధన వనరులు వినియోగించుకోవడం ద్వారా కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ సాధ్యమని అన్నారు. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్య ఘర్ పథకం కింద సోలార్ ఎనర్జీ వినియోగించుకుని, విద్యుత్ బిల్లులు తగ్గించుకునేందుకు వినియోగదారులకు ఇది ఎంతో మంచి అవకాశం అని అన్నారు. ఇళ్లపై సౌర పలకల అమరిక ఖర్చుపై ప్రభుత్వం రాయితీ కూడా అందజేస్తున్నదని, వినియోగదారులకు బ్యాంకు రుణాలు అందించి, ఈ పథకం అమలులో సహకరించాలన్నారు. దేశవ్యాప్తంగా ఒక కోటి మందికి పీఎం సూర్య ఘర్ పథకం ప్రయోజనాలు అందించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యం కాగా, జిల్లాలో ఈ పథకం కింద అత్యధిక శాతం ప్రజలు ఈ పథకం ప్రయోజనం పొందాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. కోటిమంది పూర్తికాగానే సైట్ క్లోజ్ అవుతుందని, కావున వినియోగదారులు త్వరపడాలని సూచించారు. కావున బ్యాంకర్లు ఈ పథకం వినియోగదారులకు సకాలంలో బ్యాంకు రుణాలు అందించాలని తద్వారా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా కృషి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో ఏపీ సిపిడిసిఎల్ ఎస్ఇ సత్యానందం, విద్యుత్ శాఖ టెక్నికల్ అధికారి సుధాకర్, ఎల్ డి ఎం జయవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని ధర్నా



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తక్షణమే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిరుద్యోగుల తో ప్రదర్శన నిర్వహించి ధర్నా చేసారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ. రవిచంద్ర మాట్లాడుతూ, లక్షలాది మంది నిరుద్యోగులు డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నారన్నారని. నవంబరు మూడు న నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్లు మొదట ప్రభుత్వం ప్రకటించి తర్వాత దాన్ని ఆరవ తేదీకి ఇస్తున్నట్లు మరో దఫా ప్రకటించిందన్నారు. దాన్ని కూడా వాయిదా వేసి నిరుద్యోగుల్ని చంద్రబాబు సర్కారు వంచన చేసిందని విమర్శించారు. కానీ నేటికీ ఇంకా నోటిఫికేషన్ విడుదల చేయలేదని దుయ్యబట్టారు. 16,347 ఉపాధ్యాయ నియామకాల కోసం సుమారు నాలుగు లక్షల మంది నిరుద్యోగులు టెట్ అర్హత సాధించారని తెలిపారు. డీఎస్సీ శిక్షణ కోసం వేలాది రూపాయలు ఖర్చు పెట్టి శిక్షణ తీసుకున్న నిరుద్యోగుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాట మాడుతుందన్నారు. అధికారం చేపట్టిన తర్వాత మెగా డీఎస్సీ పై మొదటి సంతకం చేసిన సీయం చంద్రబాబు ఇంతవరకు ఉపాధ్యాయ నియామకాలు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు.. టెట్ తర్వాత మూడు నెలల కాల వ్యవధి ఉండాలని కూటమి ప్రభుత్వం డీఎస్సీ నిర్వహణ కాలయాపన చేస్తుందన్నారు. గత జగన్ ప్రభుత్వం 6,100 పోస్టులతో డీఎస్సీ ప్రకటిస్తే వాటిని కూడా కలుపుకుని మెగా డీఎస్సీ అంటూ 16,347 పోస్టుల్ని ప్రకటించి నేటికి ఐదు నెలలు గడుస్తున్నా కూడా తేదీలు ఇవ్వకుండా చంద్రబాబు సర్కారు నిరుద్యోగుల్ని దగా చేసిందన్నారు. ప్రైవేట్ ఉద్యోగాలు వదిలేసి నిరుద్యోగులు డీఎస్సీ కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారన్నారని తెలిపారు. నోటిఫికేషన్ ఇవ్వకుండా నిరుద్యోగుల జీవితాలతో ఆడు కోవద్దని హితవు పలికారు. బడ్జెట్ సందర్భంగా కూడా డీఎస్సీ నోటిఫికేషన్ గురించి ప్రస్తావించ లేదన్నారు. కూటమి ప్రభుత్వం తక్షణమే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని రవిచంద్ర డిమాండ్ చేసారు. వైఎస్సార్ విద్యార్థి విభాగం నాయకులు ఐ.శ్రీనివాస్,కె.శివారెడ్డి నిరుద్యోగులు ధర్నా లో పాల్గొన్నారు.

# పంచారామాలకు ప్రత్యేక బస్సు సర్వీసులు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కార్తీక మాస పర్వది నాలలో అవనిగడ్డ ఏపీఎస్ఆర్టీసీ డిపో నుండి ప్రసిద్ధ శైవ క్షేత్రాలకు ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ కే హనుమంతరావు గురువారం ప్రకటనలో తెలిపారు. దివిసీమ పరిసర ప్రాంత భక్తుల సౌకర్యార్థం ఏపీఎస్ఆర్టీసీ అవనిగడ్డ డిపో నుండి ప్రముఖ శైవ క్షేత్రాలకు, పంచారా మాలకు ప్రత్యేక బస్సులు నడపబడుతున్నట్లు తెలిపారు. ప్రతి శని, ఆది వారాలలో పంచారామా లైన అమరావతి, భీమవరం,పాలకొల్లు, ద్రాక్షారా మం, సామర్లకోట లను ఒకేరోజు దర్శించుకునే విధంగా స్పెషల్ బస్సు లు ఏర్పాటు చేయుచున్నామని దీనిలో భాగంగా ఈనెల 23వతేది శనివారం రాత్రి 11:30 గంటలకు అవనిగడ్డ డిపో నుండి పంచారామాలకు బస్సు బ యలుదేరుతుందని. ఈ బస్సు నకు ఒక్కొక్కరికి చార్జీ .1245/- లు మాత్ర మే. ఈ పంచారామాలు బస్సులకు రిజర్వేషన్ ఓపెన్ చేసామని ఆసక్తిగల భక్తులు వెంటనే సీట్లు రిజర్వేషన్ చేయించుకోవలసినదిగా కోరారు. సమూహము(బ్యాచ్)గా వెళ్ళే భక్తులు కోరిక మేరకు వారికి అనుకూలమైన తేదీలలో, అనుకూలమైన దేవాలయాలకు సందర్శించే విధంగా స్పెషల్ టూర్ ప్రోగ్రామ్స్ కూడా ఏర్పాటు చేయబడుతుంది అన్నారు ఈ నెల 23 వ తేదీ శనివారం తెల్లవారుఝామున గం.03.30 లకు ప్రసిద్ధ వెంకటేశ్వర స్వామి క్షేత్రమైన వాడపల్లికి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయబడినది ఈ బస్సునకు రిజర్వేషన్ సదుపాయం కలదు. కావున ఆసక్తి ప్రయాణికులు వెంటనే రిజర్వేషన్ చేయించుకోవాల్సిం దిగా కోరుతున్నామన్నారు. అవనిగడ్డ డిపో నుండి కార్తీక మాసం మొత్తం ప్రతిరోజు ఉదయం 6 గంటలకు అవనిగడ్డ నుండి శ్రీశైలం వరకు సూపర్ లగ్జరీ స్పెషల్ బస్సు నడపబడుతుందని, శబరిమలైకు డిపోకు ఇటీవల వచ్చిన కొత్త బస్సులు ఏర్పాటు చేయబడిందని చెప్పారు. వివరములకు 9959225466, 9963658630, లను సంప్రదించాలని, సీటు రిజర్వేషన్ కొరకు 7036335079.నెంబరును సంప్రదించాలని డిఎం కోరారు.



# క్రీడలతోనే మనో వికాసం

## మచిలీపట్నం నుండి అంతర్జాతీయ క్రీడాకారుల్ని తయారు చేస్తామన్న కొల్లు నీలిమ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** క్రీడలతోనే శారీరక, మానసిక ఆరోగ్యం సాకారమవుతుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సతీమణి కొల్లు నీలిమ పేర్కొన్నారు. మచిలీపట్నంలో కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నీని ప్రారంభించారు. కాసేపు క్రికెట్ ఆడి అలరించారు. అనంతరం క్రీడాకారులతో మాట్లాడుతూ.. గతంలో యువత క్రీడలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చేవారని, ఇప్పుడు క్రీడల్ని నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో మచిలీపట్నం నియోజకవర్గం నుండి కూడా కొంత మంది క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా చర్యలు తీసుకుంటున్నామ న్నారు. స్నేహ పూర్వక వాతావరణం, టీమ్ లీడ్ చేసే సామర్థ్యాలు క్రీడలతోనే మెరుగుపడతాయని అన్నారు. మొత్తంగా ఈ టోర్నీకి 60 టీములు నమోదు చేసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఇరు టీములకు కొల్లు నీలిమ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పరిరక్షణ తెలుగు యువత అధ్యక్షుడు సలీం, రాణా, హితీష్ పాలపర్తి తదితరులు పాల్గొన్నారు.

## అధిష్టానం ఇచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేలా పనిచేస్తా : మాజీ ఎమ్మెల్యే రావి



**నందివాడ,మేజర్ న్యూస్:** ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా శుక్రవారం సాయం త్రం అధి కారికంగా బాధ్యతలు చేపట్టనున్న మాజీ ఎమ్మె ల్యే రావి వెంకటేశ్వ రరావును గుడివాడ నియో జకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో గురువారం సాయంత్రం సత్కరించారు. ఈ సందర్భంగా శాలువాలు, పూలమాలలతో పాత్రికేయ సంఘాల పెద్దలు రావిను సన్మానిం చగా, పుష్పగుచ్చాలు అందజేస్తూ పలువురు పాత్రికేయులు రావికు అభినం దనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రావి వెంకటేశ్వ రరావు మాట్లాడుతూ 24 ఏళ్ల పాటు ఏమి ఆశించకుండా గుడివాడ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసమే పనిచేశానని అన్నారు. ప్రజల కోసం తన పోరాటా లను నిత్యం చిత్రీకరించే పాత్రికేయులకు, తన కష్టం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదని ఈ సందర్భంగా రావి పేర్కొన్నారు. నేడు పార్టీ అధిష్టా నం ఇచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు శక్తివంతం లేకుండా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. మీడియా కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు దారం ఉపేంద్ర మాట్లాడుతూ రెండు దశాబ్దాలకు పైగా గుడివాడ ప్రజల శ్రేయస్సు కోసం కష్టపడుతున్న మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వ రరావుకు కార్పొరేషన్ పదవి ఆయన కష్టానికి చిన్నదిగానే తాము భావిస్తున్నా మన్నారు. భవిష్యత్తులో కూడా గుడివాడ అభివృద్ధిలో రావి చేసే కృషిలో పాత్రికేయులు భాగస్వామ్యులు అవుతారని ఉపేంద్ర పేర్కొన్నారు. జర్నలిస్టు సంఘాల రాష్ట్ర నాయకులు మత్తి శ్రీకాంత్ మాట్లాడుతూ మంచి వ్యక్తి అయిన రావి కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. మీడియా సంఘాల తరపున తామంతా ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. భగవంతుని ఆశీస్సులతో రావి వెంకటేశ్వరరావు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని శ్రీకాంత్ ఆకాంక్షించారు. పాత్రికేయ సమస్యల పరిష్కారానికి ప్రెస్ క్లబ్ తరపున చేసే కృషిలో సహకరించాలని రావికు శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు.



## పశుసంవర్ధక శాఖ అధికారులతో సమీక్షా సమావేశం

**నందిగామ, నవంబర్ 21, మేజర్ న్యూస్:** డివిజనల్ పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకుల కార్యాలయంలో డిడి. డాక్టర్. మోసెస్ వెస్లి వారి ఆధ్వ ర్యంలో నందిగామ డివిజనల్ పరిధిలోని పశు సంవర్ధక శాఖ అధికారుల తో యన్టీఆర్ జిల్ల జె.డి., డాక్టర్. హనుమంతురావు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యన్టీఆర్ జిల్లా పశు సంవర్ధక శాఖ సం యుక్త సంచాలకులు జె.డి., డాక్టర్.యం.,హనుమంతురావు మాట్లాడుతూ నిర్దేశించిన సమయానికి పశుగణన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. వ్యాధి నిరోధక టీకాలను వేయడం కూడా నిర్దేశించిన సమయానికల్లా పూర్తి చేయాలని అన్నారు. ఇప్పటి వరకు వ్యాధి నిరోధక టీకాలు, పశుగణన సరిగా చేయని అధికారులకు షోకాజు నోటీసులు జారీ చేయాలని డిడి. హనుమంతురావు వారిని ఆదేశించారు. ఆ నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. తాను స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి సరిగా పని చేయ ని అధికారులను గుర్తించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పాడి రైతులు తమ పాడి పశువులకు సెక్స్ సార్టెడ్ సెమన్ ను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జె.డి., డాక్టర్.,యం., హనుమంతురావు, డిడి., డాక్టర్., మోసెస్ వెస్లి,ఎడి.,లు డాక్టర్. కృష్ణమూర్తి, డాక్టర్., వెంగళరావు, డాక్టర్., హరిహరనాథ్, డాక్టర్., వెంకటరావు, డాక్టర్., రాధాకృష్ణ, డాక్టర్., భవాని ప్రసాద్,వి.ఎ.యస్.లు., పారావెట్ లు,ఎ.హెచ్.ఎ.,లు, గోపాలమిత్ర లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బెల్టు తీసేదెప్పుడు ?

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం నూతన విధానంగా ప్రారంభించిన మద్యం షాపులకు సంబంధించి బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు మద్యం అమ్మితే వారి బెల్టు తీస్తానని అసెంబ్లీ సాక్షిగా ముఖమంత్రి చంద్ర బాబు నాయుడు ప్రకటిస్తుండగా అవనిగడ్డ నియోజగవర్గంలో మాత్రం అన్ని గ్రామాల్లో బెల్ట్ షాపులు అనధికారికంగా నిర్వహిస్తూ అధిక ధరలకి మద్యం విక్రయిస్తూనే ఉన్నారు. సాక్షాత్తు కోడూరు మండల టీడీపీ నాయకులే సోషల్ మీడియా వేదికగా ఎక్సైజ్ అధికారులు, పోలీస్ అధికారులు నిద్రావస్థను వీడి వారి మండలంలో బెల్ట్ షాపుల వద్ద మద్యం ఏరులై పారటాన్ని అరికట్టాలి అని స్టేట్మెంట్స్ ఇస్తుంటే మన నియోజకవర్గంలో అధికారుల పరిస్థితి ఏ రకంగా ఉందో, ఏ రకమైన అవినీతి జరుగుతుందో కళ్లకు కట్టినట్లుగా అర్థం అవుతుంది. వారికి వాటాలు అందలేదనో లేక అదే వాస్తవమో ఏది ఏమైనప్పటికీ దీన్ని అరికట్టవలసిన బాధ్యత ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ తీసుకోవాలి అని వైసీపీ నేత గౌతమ్ కోరుతున్నారు.

## ఎన్నారై బొబ్బా గోవర్ధన్ సహకారంతో..

# ఎడ్లంక గ్రామానికి కాజ్ వే



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కృష్ణా వరదల కారణంగా కొట్టుకుపోయిన కాజ్ వే నిర్మాణానికి ఎన్నారై బొబ్బ గోవర్ధన్ నిధులు సమకూర్చారు. దారి లేక రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఎడ్లంక వాసుల ఇబ్బందులు తొలగించేందుకు ఇదే ప్రాంతానికి చెందిన ఎన్నారై బొబ్బా గవర్ధన్ ముందుకు వచ్చారు. కాజ్వే కొట్టుకు పోవడంతో పాఠశాలలకు వెళ్ళే విద్యార్థులు, పనిపాట్లకు వెళ్ళే మహిళలు నదిలో దిగి వెళ్లాల్సి వస్తోందని, పోటు సమయంలో మహిళలు నది దాటేందుకు తీవ్ర అవస్థలు పడాల్సి వస్తుందని గ్రామస్తులు అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం కార్యాలయానికి వచ్చి బొబ్బా గోవర్ధన్ కు తెలిపారు.. తన స్వగ్రామమైన ఎడ్లంక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న బొబ్బా గోవర్ధన్ కొట్టుకు పోయిన కాజ్వేను తాను పునరుద్ధరణ చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.. వెంటనే స్థానిక నేతలతో కలసి కాజ్వే కొట్టుకు పోయిన ప్రాంతాన్ని పరిశీలించి శుక్రవారం ఉదయం నుంచి కాజ్వే పునరుద్ధరణ పనులు ప్రారంభిస్తామని గోవర్ధన్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొల్లూరు వెంకటేశ్వరరావు, తెలుగు యువత నాయకుడు మేడికొండ విజయ్, గ్రామ పెద్దలు పీతా వెంకటేశ్వరరావు, ఒడుగు రవి కొల్లూరు వాసు తదితరులు పాల్గొన్నారు.

# హస్తకళాభిమానులను అలరించనున్న లేపాక్షీ గాంధీ శిల్ప్ బజార్




**ఈ నెల 22 నుంచి డిసెంబర్ 1 వరకు హస్తకళా ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలు**

**ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు ఎస్.సవిత, సత్యకుమార్ యాదవ్**

**లేపాక్షీ ఎండీ ఎం.విశ్వ**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, నవంబర్ 21, మేజర్ న్యూస్:** హస్తకళాభిమానులను అలరించేలా ఈ నెల 22వ తేదీ నుంచి విజయవాడ, మేరీస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో లేపాక్షీ గాంధీ శిల్ప్ బజార్‌ను ఏర్పాటుచేస్తున్నామని.. ప్రదర్శనను 22న రాష్ట్ర మంత్రులు ఎస్.సవిత, సత్యకుమార్ యాదవ్, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి ప్రారంభిస్తారని ఏపీ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ (ఏపీ హెచ్‌డీసీ) లిమిటెడ్ వీసీ, ఎండీ ఎం.విశ్వ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

డిసెంబర్ 1వ తేదీ వరకు నిర్వహించనున్న గాంధీ శిల్ప్ బజార్ ఎగ్జిబిషన్‌లో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన హస్తకళా కారులు కళానైపుణ్యంతో తయారుచేసిన ఉత్పత్తులను దాదాపు 100 స్టాళ్ల ద్వారా ప్రదర్శన, అమ్మకాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. టెక్స్‌టైల్స్, ఎంబ్రాయిడరీ, గ్రాస్ లీఫ్, ఇమిటేషన్ జువెలరీ, కార్పెట్స్, లెదర్ ఆర్టికల్స్, హ్యాండ్ బ్లాక్ ప్రింటింగ్, టై అండ్ డై చీరలు, ఉడ్ కార్వింగ్, లేస్ బ్యాగులు, డ్రెస్ మెటీరియల్స్, కొండపల్లి బొమ్మలు, బాటిక్ ప్రింట్స్ వంటి ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయన్నారు. కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ ప్రాయోజికత్వంతో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ ఆధ్వర్యంలో లేపాక్షీ గాంధీ శిల్ప్ బజార్‌ను నిర్వహించడం జరుగుతుందని, ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు ఎస్.సవిత, సత్యకుమార్ యాదవ్, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు తదితర ప్రజాప్రతినిధులతో పాటు టెక్స్‌టైల్స్, చేనేతతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరవుతారని విశ్వ వెల్లడించారు.

# ఘనంగా వడ్డెల్లి వారి నూతన వస్త్ర బహుకరణ వేడుక





**నందిగామ, నవంబర్ 21, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఆర్ఎస్ గార్డెన్స్‌లో ప్రముఖ కాంట్రాక్టర్ వడ్డెల్లి శ్రీనివాసరావు, అశోక కుమారిల కుమారులు గురు చరణ్ తేజ, వెంకట్ రేవంత్ సాయి ల నూతన వస్త్ర బహూకరణ వేడుక ఘనంగా నిర్వహించారు. ఏర్పాట్లు తెలుగుతనం ఉట్టిపడేలా సాంప్రదాయ బద్ధంగా ఏర్పాటు చేయడంతో ఆహ్వానితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసిపి జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్, మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు, జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, పట్టణ ప్రముఖులు హాజరై చిన్నారులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు వడ్డెల్లి సాంబశివరావు, సరోజిని, వడ్డెల్లి రంగమ్మ, వడ్డేల్లి ప్రసాద్, వడ్డెల్లి బుడ్డ, వెలిశెట్టి వెంకట కృష్ణారావు,వాణి, వెలిశెట్టి వంశీ,భార్గవి బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై ప్రజలకు అవగాహన



**నందిగామ, నవంబర్ 21, మేజర్ న్యూస్:** పట్టణంలోని చైతన్య ఏసీ క్యాంపస్ చుట్టుపక్కల అపార్ట్మెంట్ వాసులకు సైబర్ నేరాలపై,దొంగతనాలు మాదకద్రవ్యాల పై విద్యార్థులకు ప్రజలకు సీఐ వైవి ఎల్ నాయుడు సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ వై వి ఎల్ నాయుడు మాట్లాడుతూ సైబర్ కేటుగళ్ళ బారిన పడిన ప్రజలు ఎవరైనా వెంటనే పోలీసులను ఆశ్రయించండి ఇలాంటి కేసులలో 80% మంది పరువు పోతుందని పోలీస్ స్టేషన్లో కంప్లీట్ చేయడం లేదు ఇలా కంప్లీట్ చేయకపోవడం వల్ల సైబర్ నేరగాళ్లు ఇంకా రెచ్చిపోతున్నారు. సైబర్ నేరగాళ్ల వల్ల మోసపోయిన వారు సైబర్ నేరగాళ్ల బారిన పడినప్పుడు మొదటి గంట గోల్డెన్ అవర్ అంటారు ఎవరైనా యాక్సిడెంట్ లో గాయాలు అయినప్పుడు మొదటి గంట హాస్పటల్ కు చేర్చడం ఎంత ముఖ్యమో అదేవిధంగా సైబర్ నేరాల బారిన పడిన వారు మొదటి గంటలోనే గోల్డెన్ అవర్ లోనే కంప్లైంట్ చేస్తే నేరగాలను వెంటనే పట్టుకోవచ్చు ఒక గంట దాటితే రికవరీ పర్సంటేజ్ తగ్గిపోతుంది కాబట్టి ఇలాంటివి విద్యార్థులు చదువుకున్నవారు అవగాహన చేసుకోవాలని మీరు అవగాహన చేసుకుని తల్లిదండ్రులకు చుట్టుపక్కల వారికి కూడా తెలపాలని సిఐ తెలిపారు.సైబర్ నేరగాళ్ళ ఫోన్ కాల్స్ పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని డిజిటల్ అరెస్టులు అసలు ఉండవని అలా ఎవరైనా సైబర్ నేరగాళ్లు బెదిరింపులు పాల్పడిన వెంటనే మాకు ఫిర్యాదు చేయాలని సిఐ అన్నారు.మాదకద్రవ్యాలు గంజాయి డ్రగ్స్ పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి వీటిని అలవాటు చేసుకుని జీవితాన్ని పాడు చేసుకోవద్దు ఎవరైనా మీ పక్క విద్యార్థులు కూడా గంజాయి ఇతర మాదకద్రవ్యాలు సేవిస్తున్నట్టు మీ దృష్టికి వస్తే మాకు వెంటనే సమాచారం ఇవ్వండి మీ పేరు గోప్యంగా ఉంచుతాం అని సిఐ అన్నారు.తల్లిదండ్రులు కూడా తమ కుమారుల పట్ల ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని వారు ఏ విధంగా ప్రవర్తిస్తున్నారో కూడా నిఘా పెట్టాలని చెడు మార్గంలో వెళ్లకుండా తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సిఐ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై అభిమన్యు సిబ్బంది పాల్గొన్నారు.



## మంత్రి సవితమ్మను కలిసిన ఇండియన్ కాంగ్రెస్ నేత వీర భాస్కర్



**విజయవాడ మేజర్ న్యూస్ :** మంత్రి కవితమ్మని ఇండియన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వీర భాస్కర్ ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రికి చేనేత కార్మికుల అష్టకష్టాల గురించి తెలియజేశామని చేనేత కార్మికుల ఏ విధంగా నష్టపోతున్నారని బడ్జెట్లో చేనేత కార్మికుల ఊసే లేకుండా చెప్పడం దారుణమని మంత్రికి తెలియజేశామని అన్నారు.అలాగే వర్క్ షెడ్యూల్ ప్రకారం మూడు సెంట్ల స్థలం కేటాయించాలని వాటిలో ఒక లక్ష 50 వేల రూపాయలు అమలుచేసి చేనేత కుటుంబాలను ఆదుకో ఆదుకోవాలని అలాగే చేనేత కార్మిక కుటుంబ సభ్యులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మూడు వేల కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించాలని విద్యుత్ కేటాయింపులో 300 యూనిట్లు విద్యుత్తు ఉచితంగా ఇవ్వాలని తెలియజేశామని ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఆకస్మికంగా రైస్ మిల్ తనిఖీ చేసిన ఆర్డీవో



**తిరువూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లక్ష్మీపురం, బైపాస్ రోడ్‌లోని అయ్యప్పస్వామి గుడి ఎదుటి ఉన్న శ్రీ సాయి మణికంఠ హనుమాన్ రైస్ మిల్‌ను స్థానిక రెవిన్యూ డివిజనల్ అధికారి కె మాధురి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్ లో లోడింగ్, అన్ లోడింగ్, లారీలకు ఉన్న జి.పి.ఎస్ ద్వారా రైస్ మిల్ నుండి ఏ విధంగా ట్రాక్ చేయాలో పర్యవేక్షించారు. తనిఖీలో పీడీఎస్ డీ టీ కె.శ్వేత, వీఆర్ఓ ఎస్‌కె.అబ్దుల్ సత్తార్, ఇతర రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## గోకర్ణేశ్వర స్వామి ఆలయంలో పూజలు



**కోడూరు, మేజర్ న్యూస్:** లింగారెడ్డి పాలెం గోకర్ణేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాస పూజలు అన్న సంతర్పణ కార్యక్రమాలను గ్రామస్తులు ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులతో పాటు అధికార కూటమి పార్టీల నేతలు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన అన్న వన సామారాదనలోను పాల్గొని భక్తులు సౌకర్యాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు, లింగారెడ్డి పాలెం సర్పంచ్ ఎర్రంశెట్టి శ్రీదుర్గ, మాజీ సర్పంచ్ కడవకొల్లు నాంచారయ్య, గోగినేని సోమశేఖర రావు, వేములపల్లి శ్రీకృష్ణ, పిల్లి మల్లికార్జున రావు, వేములపల్లి రాజేష్,బొడ్డు వెంకన్న, జనసేన నాయకులు ఉల్లి శేషగిరి, ఎర్రం శెట్టి దామోదర్ రావు, కోట సుబ్బారావు, దాసరి కృష్ణారావు, ఎలవర్తి వెంకటేశ్వరరావు, తాత పోతురాజు, కడవకొల్లు శ్రీనివాసరావు, పైడిపాటి వివేకానందం, బండే వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు: ఎస్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999